# ఎలాంటి ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి

## -జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**

ఎలాంటి ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలని ఎస్పీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ పోలీస్ అధికారులతో నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పాల్గొని ఎఆర్ అధికారులు,సిబ్బందితో మాట్లాడించి వారికి ఉన్న వృత్తి పరమైన ఇబ్బందులు ,కావాల్సిన మౌలిక సదుపాయల గురించి మొదలగు విషయాల అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ సిబ్బంది ,అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా,ప్రశాంతమైన వాతావరణంలో క్రమశిక్షణ,ఒపికతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని,అత్యవసరమైనా సమయంలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని తెలంగాణ పోలీస్ డిపార్ట్ మెంట్‌కు జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని,సమయపాలన ,క్రమశిక్షణను ప్రతి ఒక్కరు పాటించాలని తమ ఆరోగనయంపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎలాంటి చేడు అలవాట్లకు లోనుకాకుండా ఆరోగ్యంగా ఉండాలని,పోలిస్ అధికారులు,సిబ్బంది,తెలియజేసిన శాఖపరమైన పనుల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని సిబ్బంది సులువుగా ఫిర్యాదు చేసుకోవడానికి వీలుగా గ్రేవియన్స్ బాక్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతదని ఎస్పీ తెలిపారు. అనంతంర ఎస్పి,ఎఆర్ హెడ్ క్వాటర్స్‌లో ఉన్న బెల్ ఆఫ్ అర్మ్స్ ,స్టోర్ రూమ్,ఎఆర్ డిఎస్పి,ఆర్ఐ కార్యాలయం,డ్యూటీ ఆఫీసర్ రూమ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిటిసి అదనపు ఎస్పీ పివి మురళీధర్ ,ఆర్ఐలు అంజాత్ పాషా, దేవిడ్ విజయ్ కుమార్,ఆర్ఎస్ఐలు ,ఎఆర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్, తాండూరు డీఎంల బదిలీ..

**వికారాబాద్,జులై 8, ప్రభాతవార్త:**

జిల్లాలోని వికారాబాద్, తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్లు బదిలీ అయినట్లు సం బంధిత శాఖ ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనజర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.భక్షినాయక్ ఉప్పల్ డిపో స్టోర్ ఆఫీసర్‌గా బదిలీ పై వెళ్ళగా, ఆర్టీసీ బస్ భవన్‌లో విధులు నిర్వహి స్తున్న జి.అరుణ వికారాబాద్ డిపో మేనేజర్‌గా బదిలీ పై వచ్చారు. తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న టి.సమతారెడ్డి దిల్‌సుక్‌నగర్ బస్ డిపో కు బదిలీపై వెళ్ళగా, ఉప్పల్ డిపోలో విధులు నిర్వహిస్తున్న కె.సురేశ్ కుమార్ తాండూరు డిపో మేనేజర్ బదిలీ పై వచ్చారు. త్వరలో వారు విధుల్లో చేరనున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, జడ్పీహైస్కూల్ కలెక్టర్ తనిఖీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 9, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని జవహర్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకస్మికంగ సందర్శించి తనిఖీలు చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, ఆ తరువాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆయుష్ విభాగం, ఎమర్జెన్సీ అండ్ డ్రెస్సింగ్, ఇమ్యూనైజేషన్ ఫార్మసీ, ఆపరేషత్ థియేటర్, ఇన్‌పేషంట్ రూమ్‌లను కలెక్టర్ పరిశీలించి రిజిష్టర్స్‌ను తనిఖీలు చేశారు. ఆరోగ్యకేంద్రం పనితీరు గురించి రోగుల, సౌకర్యాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్, బిపి,షుగర్ పేషంట్స్, మందుల గురించి ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ల్యాబ్‌లోనూ పరికరాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ విషయంపై కలెక్టర్ ఆరా తీశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. బ్లడ్, షుగర్ టెస్ట్‌లు కాకుండ మరి కొన్ని టెస్ట్‌లు చేయటానికి ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామికి సూచించారు. మధ్యాహ్నం రెండు గంటలకు తరువాత ఏఎచ్ మల్కాజ్‌గిరి ఆసుపత్రిలో అత్యవసర డెలివరీస్ నిర్వహించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. ఆ తరువాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. 10వతరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి చదువు,బోధన విషయంపై అడిగి తెలుసుకున్నారు. టెస్ట్‌బుక్స్, నోట్‌బుక్స్ ఇవ్వటం జరిగిందా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ భూములను కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ శాంతికోటేశ్‌గౌడ్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాధస్వామి, జిల్లా విద్యాఅధికారి విజయకుమారి, డిడబ్ల్యుఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్ సుచరిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి, పాల్గొన్న మేయర్ శాంతికోటేశ్‌గౌడ్, అధికారులు తదితరులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్ దృశ్యం

# మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**

జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని చోట్ల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం మహిళా శక్తి,సిజనల్ వ్యాధులు,ఉద్యోగుల బదిలీలు తదితర అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....గత జూన్ మాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని గ్రామాలకు అవసరమైన మొక్కలను అందులో పెద్ద మొక్కలను నాటాలని ప్రతి మొక్కను జీయో టాగ్ చేయాలని సూచించారు. ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటిశ్వరులను చేయడమే మహిళశక్తి పథకం ముఖ్య ఉద్దేశ్యమని ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని సీజినల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లాలో వనమహోత్సవం క్రింద మొక్కలు నాటేందుకు స్తాలాలను ఎంపిక చేయాలని బదిలీల ప్రక్రియలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకేళ్లాలని అధికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫన్స్‌లో ఇంచార్జీ అదనపు కలెక్టర్ సుధీర్,అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్,డిఆర్‌డిఎ శ్రీనివాసులు,ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్,డిఈఓ రేణుకా దేవి,వ్యవసాయ అధికారి గోపాల్,డిపిఓ జయసుధ,పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ ,మున్సిపల్ కమిషనర్లు,పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని తొలగించిన అధికారులు

అక్రమ రేకుల షెడ్డును తొలగిస్తున్న అధికారులు

**ధారూర్ ,జూలై 09,ప్రభాతవార్త;**

మండల పరిధిలోని కేరేళ్ళి గ్రామంలో గోపాల్ అనే వ్యక్తి గ్రామ కంఠం భూమిలో షేడు నిర్మించుకున్నాడాని మంగళవారం నాడు అధికారులు వాటిని తొలగించారు. సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన గోపాల్ అనే వ్యక్తి తన పట్ట పోల్లంతో పాటు గ్రామ కంఠం కొంత స్థలాన్ని అక్రమించి అందులో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నాడు అధికారులు సర్వే చేసి గ్రామ కంఠంలో ఉన్న అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని నోటిసులు జారీ చేసి ఉన్నత అధికారుల అదేశాలతో మంగళవారం నాడు ఎంపీఓ పంచాయతీ కార్యదర్శితో కలిసి అక్రమంగా నిర్మాణం చేపట్టిన రేకుల షెడ్డును తొలగించారు,

# సిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతనిధి, జూలై 9, ప్రభాతవార్త**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. హైదరాబాద్ నగరం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో మాట్లాడుతూ వనమహోత్సవం, మహిళా శక్తి క్యాంటీన్లు, ప్రజాపాలన సేవా కేంద్రాలు, అమ్మ ఆదర్శ, వ్యవసాయం, హెల్త్, ధరణి, ఉద్యోగుల బదిలీలు, పలు అంశాలపై కలెక్టర్లకు ఆమె సూచించారు. క్షేత్రస్థాయిలో వనమహోత్సవం ప్లాంటేషన్స్, మహిళా శక్తి క్యాంటీన్లు, వ్యవసాయం, సీజనల్ వ్యాధులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ధరణి, పారదర్శకంగ బదిలీలు పలు అంశాలపై కలెక్టర్ల దిశా నిర్దేశం చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ సిఎస్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులకు వారికి సంబంధించిన అంశాలలో ఎలాంటి జాప్యం లేకుండ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ హరిప్రియ, డిఆర్‌డిఓ సాంబశివరావు,డిపిఓ వెంకయ్య,డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## -తహసీల్దార్‌కు మెమోరాండం అందజేసిన బిజెపి కిసాన్‌మోర్చా

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**కొత్తూర్, జూలై 9, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కొత్తూర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు బీజేపీ కిసాన్‌మోర్చా రైతుల పక్షాన బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మంగలి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని బీజేపీ కిసాన్‌మోర్చా నిరసన తెలిపారు. యావత్ తెలంగాణలో రైతులను మోసం చేయడమేనని బీజేపీ కిసాన్‌మోర్చా మండిపడ్డారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులపై బడినా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోవడం దురదృష్టకరం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాకుండా సబ్ కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరం అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా అమలు చేయకుండా రైతులను ఇబ్బందుల పాలు చేసిందని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమగ్రపంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర సర్కార్ నేటికి ఆ దిశగా కార్యాచరణ చేయకపోవడం శోచనీయమన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు విషయంలో ఇచ్చిన అన్ని హామీలను ఇటువంటి అంక్షలు లేకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రణదీర్ గౌడ్,గణేష్, శేఖర్‌గౌడ్, శివకుమార్, కుమార్, మల్లేష్, నవీన్, శ్రీశైలం, ప్రశాంత్, రాజశేఖర్, శివలింగం తదితరులు ఉన్నారు.

# వైభవంగా ఊరడమ్మ మాత విగ్రహ ప్రతిష్టాపన

**-10న పోచమ్మ బోనాలు,11న ఊరడమ్మ మాత విగ్రహ ప్రతిష్టపన**

**-12న ఊరడమ్మ మాత బోనాలు**

**బొంరాస్‌పేట్,జులై9,ప్రభాతవార్త ః**

బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో నేడు 10వ తేది బుధవారం పోచమ్మ బోనాలు,ఊరడమ్మ మాత అఖండ దీపారాధన, మండపరాధన, అంకురార్పన,ధ్వజారోహనం,సాయంత్రం 7గంటలకు గ్రామపురవీధులగుండా అమ్మవారి విగ్రహం ఊరేగింపు,11వ తేదిన ఊరడమ్మ మాత నూతన విగ్రహ ప్రతిష్టపన,12వ తేది శుక్రవారం అన్నదానం,సాయంత్రం అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు పోలీస్ నారాయణమ్మఅంజిల్‌రెడ్డి,పూజారి జ్యోషి సత్యనారాయణరావు,శ్రీనివాసచారి తెలిపారు.11న ఉదయం 5గంటలకు సుప్రభాతం,గణపతి, గౌరీ,గోపూజ, పుణ్యావాచన,నవగ్రహపూజ,పంచామృత అభిషేకం, ధాన్యధావాసం, జలాధివాసం,పుష్పధివాసం,శయానాధివాసం ఊరడమ్మ మాత అమ్మవారికి నిర్వహించడం జరుగుతుందన్నారు. గణపతి, నవగ్రహ, ఛండీ,దుర్గా హోమాలు నిర్వహించిన అనంతరం ఉదయం 11ః38గంటలకు ఊరడమ్మ మాత విగ్రహప్రతిష్టపన,మంగళహరతి,భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరుగుతుందని తెలిపారు.12వ తేది శుక్రవారం మధ్యాహ్నం 1ః30గంటలకు అన్నదానం,సాయంత్రం 5గంటలకు అమ్మవారికి బోనాలు నిర్వహించడం జరుగుతుందని ఈ విగ్రహప్రతిష్టపన మహోత్సవంను గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని పూజారి జ్యోషి సత్యనారాయణరావు కోరారు.

నూతనంగా నిర్మించిన ఊరడమ్మమాత దేవాలయం

# కాంగ్రెస్ ఇచ్చిన హమీలకు...ఇప్పటి చేతలకు పొంతన లేదు

## -మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్, జులై 9. ప్రభాతవార్త ః**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హమీలకు ఇప్పటి చేతలకు పొంతన లేదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అర్కెల్‌గూడ వద్ద బిజెపి నాయకుల సమావేశం నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద కోపోద్రేకులైన నిరుద్యోగులు కేసీఆర్ ఓడిపోతేనే తమ బతుకులు బాగుపడతాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు పలికారని అన్నారు. కాని నేడు రాష్ట్రంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు చేదు పరిస్థితులు ఎదురైయ్యాయని, ఆరు నెలల్లోనే ఈ ప్రభుత్వంపే వారికి అసహ్యం కలిగిందని అన్నారు. ఉద్యోగాల సంఖ్య పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని, పరీక్ష, పరీక్షకు మధ్య గ్యాప్ ఉండేలా చూడాలని డిమాండ్ విద్యార్థులు దీక్షలు, ఆందోళనలు చేస్తే వారిపై లాఠీచార్జీలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను కొడుతున్నారని, వారు అనుభవిస్తున్న నరకాన్ని చూస్తే బాధ కలుగుతుందన్నారు. నిరుద్యోగలకు డిమాండ్లకు మద్దతుగా భారతీయ జనతాపార్టీ మద్దుతుగా నిలిసి అండగా ఉంటుందని చెప్పారు. వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాదానం ఇస్తూ ఫిర్జాదిగూడలో పేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చివేయడం సరికాదని, ఇది రాజకీయ ప్రేరేపిత కూల్చివేతలని ఆయన ఆరోపించారు. పేదల జోలికి వస్తే చీల్చి చెందాడుతామని, ఊరుకునేది లేదని అన్నారు. వైస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో గులాంగిరి చేసిన అదికారులు జైలుపాలయ్యారని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే వీరికి కూడ అదే గతి పడుతుందన్నారు. అధికారులు చట్టానికి లోబడి పని చేయాలని తెలిపారు. పేదలకు ఇబ్బంది పెడితే జేజమ్మతోనైన కొట్లాడటానికి సిద్దమని అన్నారు. పేదలను ఇబ్బంది పెట్టొద్దని, వారికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నందారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, జగన్ గౌడ్, కైన్సిలర్ హంసరాణి, సరస్వతి, మాజీ జడ్పిటిసి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల నిరసన

ఆమనగల్లులో నిరసన తెలుపుతున్న బార్ అసోషియేషన్ న్యాయవాదులు

**ఆమనగల్లు, జూలై09, ప్రభాతవార్త:**

భద్రాచలంలో న్యాయవాది కృష్ణప్రసాద్ అరెస్టు విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తూ ఆమనగల్లు బార్ అసోషియేషన్ నిరసన కార్యక్రమం నిర్వహించింది. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతూ అరెస్టు తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు నినాదాలు చేశారు. ఈసంధర్భంగా అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ మాట్లాడుతూ ఒక కేసు విషయంలో న్యాయవాది కృష్ణప్రసాద్ చేతులకు సంకేళ్ళు వేసి కోర్టుకు హాజరుపరచడం అవమానవీయమని మండిపడ్డారు. పోలీసులు వ్యవహరించిన తీరు న్యాయవాది వృతికి తీవ్రంగా అవమానపరిచేలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి న్యాయాన్ని అందించేందుకు న్యాయవాదులు కృషి చేస్తున్నారన్నారు. భద్రాచలం పోలీసుల తీరును ఖండిస్తూ విధులు బహిష్కరించామని, చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించిన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని జగన్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, రామకృష్ణ, మధు, శేఖర్, మల్లేశ్, జగన్‌గౌడ్, గణేశ్‌గౌడ్, శేఖర్, శ్రీనివాస్, సత్యనారాయణ, ఆంజనేయులు, సర్దార్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా గురునాథ్‌రెడ్డి

**-11న ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు**

**-హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**

**కొడంగల్,జూలై 9ప్రభాతవార్త**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందడంతో పాటు ఐదు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్‌గా నియమిస్తున్న ప్రభుత్వం జీవో జారీచేయడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ భీష్మపితాముడిగా పేరొందిన గురునాథ్‌రెడ్డి దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి,ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమకాలికుడు కావడంతో పాటు సౌమ్యుడిగా ఆయనకు పేరుంది. గతంలో దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా కొనసాగిన గురునాథ్‌రెడ్డి అప్పట్లో ఉమ్మడి రాష్ట్రంలో వేర్‌హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్‌గా కొనసాగారు. కాగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్ధి పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రస్థాయి పదవితో సముచిత స్థానం కల్పిస్తామని మాజీ సీఎం కేసీఆర్ హామీ మేరకు పట్నం గెలుపులో కీలకపాత్ర పోషించిన గురునాథ్‌రెడ్డికి అధిష్టానం మొండిచేయి చూపింది. అంతేగాక ఆయన ఆశించిన జిల్లా సహకార బ్యాంకు చైర్మేన్ పదవిని సైతం ఇతరులకు అవకాశం కల్పించడంతో అసంతృప్తికి గురైన గురునాథ్‌రెడ్డి మౌనం వహిస్తు కొద్ది రోజుల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి చాకచక్యంతో గురునాథ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి రేవంత్‌రెడ్డి విజయంలో కీలక భూమిక పోషించారు. ఈ క్రమంలో పెద్దాయనకు రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు గత మార్చ్ నెలలోనే రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్‌గా నియమించినా పార్లమెంట్ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్‌గా నియమిస్తు ప్రభుత్వం జీఓ జారీచేయడంతో ఈనెల 11న ప్రమాణస్వీకారం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న గురునాథ్‌రెడ్డి అభిమానులు తెలిపారు. కాగా గురునాథ్‌రెడ్డి అభిమాన నాయకుడు దివంగత రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి రోజునాడే గురునాథ్‌రెడ్డికి రాష్ట్ర పోలీస్‌హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్‌గా ప్రకటిస్తు ప్రభుత్వం జీఓ విడుదల చేయడం హర్షణీయమని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వర్షాకాలం సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం

**కొత్తూర్, జూలై 9, ప్రభాతవార్త :**

కొత్తూర్ పురపాలికలో మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ బాలాజీ,మండల వైద్యాధికారి డాక్టర్ హరికిషన్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధి పట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలన్నారు. తమ పరిసరాలను చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,తాగే మంచి నీటిని వేడి చేసుకుని తాగడం, ప్రతి శుక్రవారం పాటించడం, వేడి ఆహారాలు మాత్రమే సేవించడం, బయట ఆహారాలు నిషేదించడం, దోమలవ్యాధిన పడకుండా దోమల తేరా వాడడం,ఇలాంటి తదితర జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సుధాకర్, సుమిత్ర, వాణి, చైతన్య, మాధవి,నీరజ, లక్ష్మి, మంజుల, జాహంగీర్,నవనీత,వసంత,శ్రావణి తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధి పట్ల సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు

మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్, జూలై 9, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. మంగళవారం 1వ వార్డులోని నేతాజీనగర్‌లో కౌన్సిలర్ కొంకటి నళినిరవి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వచ్చే తరాలు స్వచ్ఛమైన గాలి అంది ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకం ద్వార మాత్రమే కాలుష్యాన్ని నివారించవచ్చని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం,వన మహోత్సవ ఇన్స్పెక్టర్ జాలిగం శంకర్,ఎన్విరాన్‌మెంట్ ఇం.నీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

ఉపాధ్యాయులను సన్మానించి వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

**మనూర్, జూలై 9, ప్రభాతవార్త:** మండలంలోని శెల్గిర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన చేసి ఇతర పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు మంజులాదేవి, నర్సప్ప, జ్యోతి, అంజయ్య, సాయిబాబా, దీరజ్‌లను మంగళారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఇదిలా ఉండగా పాఠశాలకు ఇతర పాఠశాలల నుంచి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రాజశేఖర్, అనితలను గ్రామస్థుల సమక్షంలో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

**బాసర త్రిబుల్ ఐటికి విద్యార్థుల ఎంపిక...**

మండలంలోని శెల్గిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసుకున్న 5 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైనటుల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. త్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులు ఎన్ అనిల్, సురేష్, జగపతి, జోసెఫ్, అభిలాష్‌లను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానంచి ఆశీర్వదించారు.

## ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం

ఎబివిపి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**పాపన్నపేట, జూలై 9, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 75వ ఆవిర్భావ దిన్సోవాన్ని మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద ఏబీవీపీ మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి జండాను ఆవిష్కరించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అలుపెరకుండా ఏబీవీపీ కృషి చేస్తూ వస్తోందని మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. 1949 జులై 9న ఢిల్లీలో ఏబీవీపి సంఘాన్ని అధికారికంగా స్థాపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సంగం మండల కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు రాజు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఎంఇవో తనిఖీ

**పాపన్నపేట, జూలై 9,ప్రభాతవార్త:** విద్యార్థులలో సామర్థ్యాల సాదనకు కృషి చేయాలని మండల విద్యాధికారి నీలకంఠం ఉపాధ్యాయులకు సూచించారు. పాపన్నపేటలోని ప్రాథమిక పాఠశాలను, ఉర్దూ మీడియం పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. బోధనలో సామర్థ్యాల సాధనకు కొత్త పద్ధతులను పాటిస్తూ బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ సూచించారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను ఈ సందర్భంగా ఎంఈఓ పరీక్షించారు. పాఠశాలలోఎని రికార్డలను పరిశీలించారు.

## ప్రత్యేక అధికారిని సన్మానించిన ఎంపిడిఓ

మండల ప్రత్యేక అధికారిని సన్మానిస్తున్న సన్మానిస్తున్న ఎంపిడిఓ

**మనూర్, జూలై 9, ప్రభాతవార్త:** మండలానికి ప్రత్యేక అధికారిగా నియామకం అయిన యం రఘు బాబు మంగళవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకోగా ఎంపిడిఓ అలివేలు మంగ, అధికారులు సాదరంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రఘు బాబు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు సమస్యలకు గురికాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వివేకానంద, ఏపిఎం వంశీకృష్ణ, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలికి సన్మానం

**చౌటకూరు, జూలై 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సుజాత దంపతులను మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా పాఠశాల నుంచి బదిలీ అయిన శ్రీహరి కృష్ణ, ప్రకాష్, సురేష్, కృష్ణ, అనితలను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే ఇతర పాఠశాలల నుంచి బదిలీపై వచ్చిన విజయలక్ష్మి, విజయ, కవిత, అరుణ, సూర్యరావు, రాజులను సన్మానించారు.

రిటైర్డ్ ఉపాధ్యాయురాలు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ

**సిద్దిపేట అర్బన్, జూలై 9. ప్రభాతవార్త :** మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని చదువుకుంటే ఎక్కడైనా ఏ ప్రదేశంలోనైనా బతక వచ్చునని టూటౌన్ సీఐ ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సిటిజన్ స్కూల్‌లో మంగళవారం గంజాయి ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి అలవాటుపడితే జీవితాలు దుర్భరంగా మారుతాయన్నారు. విద్యార్థులు ఎవరూ చెడు అలవాట్లకు బానిసలు కావొద్దన్నారు. ఎవరైనా ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలైన, అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసుకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కొరియర్ల పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నంబరు 1930క కాల్ చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పి ంక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీజ,బాలకృష్ణ హరి అకాడమిక్ ఇంచార్జి సుధాకర్, విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ ఉపేందర్

**నర్మెటలో...**

సంగునూర్ మండలం నర్మెట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అధ్వర్యంలో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్సో, షీటీమ్స్,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మొదన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.

మహిళల భద్రతకు ఎల్ల వేళలా అందుబాటులోఉంటామని మహిళల భద్రత మాలక్ష్యమన్నారు. దేశంలో అమలవుతున్న నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌గౌడ్, షీటీమ్ బృందం కిషన్, సిబ్బంది మమత, వీణకుమారి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

### ఎబివిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 9, ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ కేవలం ఐదుగురు సభ్యులతో మొదలై, జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ "76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. అలాగే ఏబీవీపీ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సంగా జరుపుకుంటామని తెలిపారు. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి ప్రణయ్, సంపత్, కార్యకర్తలు వంశీ, మధు, దీక్షిత్, మహేష్, భాను, సతీష్, దేవదాస్, విష్ణు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నేతలు

మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ తదితరులు

**రామాయంపేట, జూలై 9, ప్రభాతవార్త :** మంగళవారం బిజెపి మెదక్ నియోజకవర్గ ఇంచార్జి, నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ మైదానం వద్ద హాస్టల్ ముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, ఒలిస దామోదర్‌రావు, జె. శంకర్‌గౌడ్, బండారి ఎల్లగౌడ్, బిజెపి మండల అధ్యక్షులు బానప్పగారి దయానందరెడ్డి, సతీష్‌రావు, లక్ష్మణ్, నరేష్ యాదవ్, స్వామి, అనిల్, నిజాంపేట మండల నాయకులు పాల్గొన్నారు.

### రఘునందన్‌రావును సన్మానించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం

**గజ్వేల్, జులై 9 (ప్రభాతవార్త):** మెదక్ పార్లమెంట్ సభ్యులుగా రఘునందన్‌రావు మొట్టమొదటిసారి గజ్వేల్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ జిల్లా సభ్యులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర ట్రెజరర్ రాఘవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ రాజు, ఇన్నారెడ్డి, దుబ్బాక మండల అధ్యక్షుడు రవీందర్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించాలి-మండల ప్రత్యేక అధికారి

**మునిపల్లి, జూలై 9, ప్రభాతవార్త:** అధికారులు అభివృద్ధికి సహకరించాలని మండల ప్రత్యేక అధికారి బి రామాచారి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన మునిపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రామాచారి మాట్లాడుతూ అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు సమస్యలకు గురికాకుండా ఎప్పటికి అప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హరినందనరావు, పర్యవేక్షకులు రామలింగం, ఎంపిఓ నాగలక్ష్మి, ఏపిఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి రామాచారి

వేస్టేజ్ కంపెనీనుంచి కారును బహుమతిగా అందుకుంటున్న లతాశివరెడ్డికి

## కారు బహుమతి అందుకున్న లతారెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, జూలై 9,ప్రభాతవార్త:** వేస్టేజ్ కంపెనీలో టీం వర్క్ చేసి లక్ష్యాన్ని అందుకున్న లతారెడ్డిని కంపెనీ వారు కారును మంగళవారం బహుమతిగా అందచేశారు. ఈ సందర్భంగా లతారెడ్డి మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిదేమి లేదని, నిరుత్సాహంతో ఉంటే ఏది మన దరికి చేరదని, సాధించాలనే పట్టుదల లక్ష్యం లక్ష్యాన్ని చేరుకునేలా చేస్తుందన్నారు. కార్య క్రమంలో వేస్టేజ్ విన్నింగ్ టీం ఇబ్రహిం, డిసిడి ప్రభాకర్, డిసిడి అజ్ముద్దీన్ డైమండ్, డైరెక్టర్ శరణప్ప, స్టార్ డైరెక్టర్ పండరి మున్నూర్, శ్రీనివాస్ క్రౌన్ పాల్గొన్నారు.

## న్యాయవాదిని సన్మానించిన బార్ అసోసియేషన్

**సంగారెడ్డి టౌన్, జూలై 9, ప్రభాతవార్త:**

న్యాయవాదిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు

సంగారెడ్డి జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా ఎన్నుకోబడి వైద్యనాథ్ పాటిల్‌ను సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## మాగి షుగర్ ఫ్యాక్టరీ సిడిసి చైర్మన్‌గా ఎండి షాదుల్

**కంగ్టి, జూలై 9ప్రభావార్త:** మాగి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్‌గా ఎం.డి.షాదూల్‌ను రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్ మంగళవారం సీడీసీ చైరన్మన్‌గా నియమిస్తునట్లు ఉత్తర్వులను జారీ చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోఇ కంగ్టి మండలంలోని జంగి(బి)' గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్ మంగళవారం మాగిషుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన సీడీసీ ఛైర్మన్‌గా ఎంపిక చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా సీడీసీ ఛైర్మన్‌గా ఎన్నికైన ఎం.డి షాదుల్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర ఐటీ అండ్ బారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు, జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్‌కు,నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి, జూక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతరావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు డీసీసీ జనరల్ సెక్రటరీ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం రైతుల అభివృద్ధి కోసం తనవంతు శయశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఏజిపి నాథనియల్‌ను సన్మానించిన న్యాయవాదులు

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** జహీరాబాద్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా(ఏజిపిగా) నియమితులైన అలిగి నాథనియల్‌ను మంగళవారం తోటి న్యాయవాదులు మంగళవారం ఘనంగా సన్మానించారు. నాథనియాల్‌ను న్యాయవాదులు గోపాల క్రిష్ణ, గోపాల్ ముదిరాజ్, అనూష, మల్లేశం, సోమశేఖర్ పాటిల్, ఇబ్రహీం, న్యాయవాది గుమస్తాలు ప్రభు, సురేష్ సిరిగిరి, రవికుమార్ తదితరులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నాథ నియాల్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## రేపటి ధర్నాను జయప్రదం చేయండి

**పుల్కల్, జూలై 9, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే ధర్నాను విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి కార్మికుడిపై ఉందని జి.సాయిలు అన్నారు. మంగళవారం పుల్కల్‌లో మిషన్ భగీరథ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరిసిస్తూ, కార్మికుల కోరిక దినాన్ని(డిమాండ్స్ డే) ఈ నెల 10వ తేదీన దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సాయిలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాదగిరి, నాగభూషణం, కృష్ణ, రాములు, ప్రభాకర్ లక్ష్మణ్, వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు అందించి ఆదుకోండి

అధికారులకు వినతి పత్రం అందచేస్తున్న పంచాయతీ కార్మికులు

**మనూర్, జూలై 9, ప్రభాతవార్త:** బకాయి వేతనాలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని పంచాయతీ కార్మికులు మంగళవారం అధికారులకు వినతి పత్రం అందచేశారు. మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ పంచాయతీ కార్మికులకు 3 నుంచి 9 నెలల వేతనాలు చెల్లించలేదన్నారు. కార్మికులకు వేతనాలు అందించకుంటే ఆ కుటుంబాలు మూడు పూటలా ఎలా భుజిస్తారని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్మికులు నర్సింలు, సంజయ్, అంజి, తుకారాం, రాజు శంకర్, సునీల్, వీరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఇస్మాయిల్, బీరప్ప, బాలయ్య, శరణప్ప, కుమార్, శంకర్, డేవిడ్, చందర్, రూబేన్, ఆగమయ్య, సంజీవ్, బాలప్ప, రాజు, పాపారావు, జాన్, దేవయ్య, ప్రమోద్ కుమార్, వైద్యనాథ్ పాల్గొన్నారు.

## కబుర్లు వద్దు-హామీలు అమలు చేయడమే ముద్దు

తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**సదాశివపేట, జూలై 9, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి కబుర్లుచెప్పి, అమలు కాని హామీలను చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల శాఖల కిసాన్ మోర్చా అధ్యక్షులు గొర్లీల్ల శివలింగం, యం మొగులయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు బిజెపి నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శివలింగం, మొగులయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వవి మాణిక్‌రావు, పట్టణ, మండల అధ్యక్షులు కే శ్రీనివాస్, డి సుధాకర్, మోహన్‌రెడ్డి, సతీష్, హూసన్న గారి శ్రీశైలం, శ్రీకాంత్, అంబదాస్, కే కృష్ణ గౌడ్, వై నరసింహగౌడ్, పట్లళ్ల సంగమేష్, పి వెంకటేశం, మహేష్ యాదవ్, భరత్, రమేష్, రాజేష్, ప్రశాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి ఎంపి రఘునందన్‌రావు రాక

**సదాశివపేట, జూలై 9, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు పట్టణంలోని ఎన్ గార్డెన్‌లో నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతున్నట్లు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కూచిని సతీష్‌కుమార్ నేత తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే కార్యక్రమానికి ఎంపి రఘునందన్‌రావు మొదటిసారి సదాశివపేటకు వస్తున్నందున పార్టీ రాష్ట్ర, జిల్లా, అసెంబ్లి, మండల, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, అనుబంద మోర్చాల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని సతీష్‌కుమార్ నేత వినతి చేశారు.

## బాధితురాలికి త్రిష ఆర్థిక సహాయం

**చౌటకూరు, జులై 9, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన అయ్యవారి అలివేలమ్మ అనారోగ్యంతో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా కుమార్తె త్రిష మణికంఠ బాధితురాలికి రూ. 10వేలు కాంగ్రెస్ నాయకులతో పంపించారు. త్రిష మఠికంట అందచేసిన 10వేల నగదును అలివేలమ్మకు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సలహాదారులు శివకుమార్, మంబటి ప్రశాంత్, యూత్ అధ్యక్షులు బైరురవి, గొల్ల మల్లేశంలు అందచేశారు.

## నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంచండి

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 9, ప్రభాతవార్త :** నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని రామాయంపేట మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ రైతులకు సూచించారు. మంగళవారం నాడు ఆయన మండల పరిధిలోని కాట్రియాల గ్రామంలో పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడటం, ఎక్కువసార్లు భూమిని దున్నడం, పంట వ్యర్థాలను కాల్చడం, ట్రాక్టర్ కేజీవీల్‌తో లోతుగా దమ్ముచేయడం, సరైన పద్ధతిలో నీటిపారుదల వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం, పంటల మార్పిడి చేయకపోవడం వంటి కారణాల చేత నేలలో సేంద్రియ కర్బన పదార్థం తగ్గిపోతుందన్నారు. అందువల్ల పంటకు మేటు చేసేటువంటి సూక్ష్మజీవులు మరియు వానపాముల సంతతి తగ్గిపోవడం వల్ల పంటల దిగుబడి గణనీయంగా తగ్గడమే కాకుండా, నేల చౌడబారుతుందన్నారు. నీటిని నిలుపుకొని ఉంచుకునే శక్తి తగ్గుతుందని, ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ రైతులకు సేంద్రీయ కర్బన పదార్థ పెంపుపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు. అందులో బాగంగా 60 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తూ పచ్చిరొట్ట విత్తనాలను నాటడం ద్వారా పచ్చిరొట్ట పంటలను పెంచడం వాటిని కలియ దున్నడం వల్ల కలిగే లాభాలను రైతులకు అవగాహన కల్పిస్తుందన్నారు. జీలుగా జనుము వంటి పంటలను భూమిలో విత్తి 40 నుండి 45 రోజుల తర్వాత వాటిని కలియ దున్నినట్లయితే ఒక ఎకరాకు 12 టన్నుల పచ్చిరొట్ట సేంద్రియ ఎరువు భూమిలో కలుస్తుందని, ఈవిధానం ద్వారా భూమిలో సేంద్రియ కర్బన పదార్థం పెరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పంట దిగుబడి పెరిగి రైతుకు ఆదాయం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# 25 కొత్త బస్సులు కేటాయించండి

**నారాయణఖేడ్ టౌన్, జూలై 9, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ డిపోకు కొత్తగా 25 బస్సులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రాష్ట్ర వాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి చేశారు. మంగళవారం హైద్రాబాద్‌లోని మినిష్టర్ కార్యాలయంలో మంతి పొన్నం ప్రభాకర్‌ను ఎమ్మెల్యే సంజీవరెడ్డి కలుసుకుని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ డిపోలో అవసరమైనన్ని బస్సులు లేక నియోజకవర్గ ప్రజలు నిత్యం ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సుల్లో చోటు లేక, సమయానికి రాకపోతుండటంతో ప్రమాదం అని తెలిసినా ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తూ నరకం అనుభవిస్తున్నారన్నారు. ప్రజలు తమ రోజు వారి పనులు చేసుకునేందుకు బస్సులో ప్రయాణించాల్సి ఉంటుందని, అవసరమైనన్ని బస్సులు లేక ప్రజలు తమ పనులు చేసుకోలేకపోతున్నారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు నారాయణఖేడ్ డిపోకు కొత్తగా 25 బస్సులను మంజూరు చేయడంతో పాటు బస్సు డ్రైవర్లు, కండక్టర్లను భర్తీ చేయాలని మంత్రి దృష్టికి తీ

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**మెదక్ మున్సిపాలిటీ, జూలై 9 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంలోని పలు సమస్యలను పరిష్కరించాలని మెదక్ కమీషనర్ జానకిరామ్ సాగర్‌కు మంగళవారం మెదక్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురికాకుండా నీరు నిల్వ లేకుండా మురుగు కాలువలను పరిశుభ్రంగా చేయాలని అన్నారు. ముఖ్యంగా గుంతలుగా మారిన రహదారులన్నింటినీ సురక్షితంగా ప్రయాణించేందుకు రహదారులను తీర్చిదిద్దాలని తెలిపారు. అన్ని కాలనీలలో మంచినీటి సరఫరా చేయాలని, మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాలని, బోరు ద్వారా అందించే నీటిని వేరు వేరుగా అందించాలని తెలిపారు. పట్టణానికి మంచి నీటిని సరిఫరా చేసే పంప్‌హౌజ్ వద్ద మురికి నీరు కలవకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో గల అన్ని స్మశాన వాటికల్లో అన్ని రకాల సదుపాయాలకు ఏర్పాటు చేయాలని, చిల్డ్రన్ పార్కులను అందుబాటులో తీసుకురావాలన్నారు. డబుల్ బెడ్‌రూం వద్ద మౌలిక వసతులు కల్పించాలని, పట్టణంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, స్థానిక జూనియర్ కళాశాలలో వాకర్స్‌కు లైట్లను ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు పిడి. ఆనందం, యాజం నాగభూషణం, జీవరత్నం, బాలేశ్వర్‌గౌడ్, నరహరి, దయాసాగర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చిన్న పిల్లల బరువు తూకం వేస్తున్న దృశ్యం

**తొగుట, జూలై 9, ప్రభాతవార్త :** తొగుట మండల పరిధిలోని బండారు పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం గ్రోత్ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక అహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పౌష్టిక అహారం లోపానికి గురికుండా ఉండేందుకు చంటి పిల్లల తల్లులు ప్లిలలను వయసుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలన్నారు. తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు గ్రోత్‌మేళపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, అశ వర్కర్లు, అయాలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధప్ప వరకవి జయంతి

సిద్ధప్ప వరకవి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, జూలై 9, ప్రభాతవార్త :** గోల్కొండ రాజుల అస్థాన కవి, రచయిత, తత్వవేత్త శ్రీ శ్రీ సిద్ధప్ప వరకవి రాజయోగి 121వ జయంతి వేడుకలు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం కుమ్మరి శాలివాహన సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు సిద్ధప్ప చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సిద్ధప్ప స్ఫూర్తితో కుమ్మర శాలివాహనులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలన్నారు. కుమ్మర శాలివాహనులు ఐకమత్యంతో ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు బెక్కంటి భీమయ్య, ఉపాధ్యక్షులు ఇటికాల స్వామి, ప్రధాన కార్యదర్శి నాంపల్లి సమ్మయ్య, నాయకులు మొండయ్య, ఐలయ్య, రాజయ్య, ప్రభాకర్, బుచ్చయ్య,శ్రీనివాస్,సతీష్, యాదవ సంఘం నాయకులు గొర్ల అయిలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఘన సన్మానం

విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**సిద్ధిపేట అర్బన్, జూలై 9, ప్రభాతవార్త:** గుజరాత్‌లోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ చదువుకున్న పాఠశాలలో ఏడు రోజుల పాటు విజన్ వికసిత భారత్ ప్రేరణ కార్యక్రమానికి ఎంపికై పర్యటన ముగించుకొని వచ్చిన సిద్ధిపేట అర్బన్ మండల పరిధిలోని బక్రిచెప్యాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి మీర్జాసపురాను మంగళవారం ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థులకు అటలు పాటలతో పాట మానవతా విలువలు అక్కడి చారిత్రాత్మక ప్రదేశాల పై పూర్వీకులు చేసిన కృషి పై విద్యార్థికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, సునీత, అనిల్‌కుమార్, రాజేందర్, రమాదేవి, నాగయ్య,అంజనేయులు, సరిత పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు

**వెల్దుర్తి, జూలై 9 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ఆషాఢమాసంలో బోనాల ఉత్సవాన్ని వెల్దుర్తిలో శ్రీరేణుక ఎల్లమ్మకు గౌడ కులస్తుల భారీగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీరేణుక ఎల్లమ్మ ఉత్సవాన్ని ప్రతి ఏటా బోనాల ఊరేగింపును నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం వెల్దుర్తిలో శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

బోనాల ఊరేగింపు దృశ్యం

# రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**అమీన్‌పూర్, జూలై 9 ప్రభాతవార్త:** రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఈర్ల రాజులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అమీన్‌పూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో మంగళవారం అమీన్‌పూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణాన్ని వెంటనే బేషరతుగా మాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి రూ. 15 వేలు అందించాలని, అదే విధంగా తెలంగాణలో ప్రధానమంత్రి పంటల భీమా యోజన వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేని ఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో పంట సాగు చేసిన ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్, రబీ కలుపుకొని 15 వేల రూపాయల ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ఉప అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు అంజిరెడ్డి, శ్రీహరి లత, సంధ్య, శంకర్, పెద్ద వీరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మాట్లాడుతున్న బట్టు అంజిరెడ్డి

## కాంగ్రెస్ అధికారంలో రైతులకు తప్పని ఇబ్బందులు

**-డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి**

**ములుగు, జూలై 9 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇబ్బందులు తప్పడంలేదని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ జహంగీర్‌లు ఆరోపించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వర్షాలు కురువకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో సమృద్ధిగా వర్షాలు కురిశాయని, రైతులకు సకాలంలో రైతుబంధు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు అందించి ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ధర్నా కార్యక్రమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ యువత ఉపాధ్యక్షుడు జుబేర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు విల్లాసాగర్ బాలరాజ్, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, రైతు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బాల్‌రెడ్డి, కనకయ్య, చంద్రశేఖర్, అనిల్, శ్రీనివాస్, నగేష్, కిష్టయ్య, లక్ష్మణ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన వెల్ఫేర్ అసోసియేషన్

ఎమ్మెల్యే గూడం మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, జూలై 9, ప్రభాతవార్త:** మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికలైన కార్యవర్గం మంగళవారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాద పూర్వంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు రాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రామ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మాణిక్యరెడ్డి, రమేష్‌బాబు, జలములు బాలరాజు, అంజయ్య, కృష్ణ, వీరిశెట్టి, సత్యనారాయణ, కమలాకర్‌రెడ్డి, ప్రభు గౌడ్, చక్రవర్తి, రాజు, కోటేశ్వర్‌రావు, భాస్కర్, మోహన్‌రెడ్డి, రాజేవ్వర్, నాగభూషణం, లింగం, శ్రీధర్, వసీం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను తీసుకోవాలి

**టీఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరేని రవీందర్‌గౌడ్**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 9, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను వెంటనే పునరుద్దరించాలని టీఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐరేని రవీందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో హెడ్‌మాస్టర్‌లకు పాఠశాలల నిర్వహణ ఇబ్బందికరంగా తయారైందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు బోధన పట్ల జాగ్రత్తలు తీసుకోవాలంటే హెడ్ మాస్టర్‌కి పాఠశాల పరిశుభ్రత విషయంలో గతంలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను వెంటనే పునరుద్దరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## కృతజ్ఞత సభకు తరలివెళ్లిన బిజెపి నేతలు

**మర్కుక్, జూలై 9 (ప్రభాతవార్త):** నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్‌లో మంగళవారం నిర్వహించిన బిజెపి కృతజ్ఞత సభకు మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు రాంరెడ్డి, మండల ఇంచార్జ్, మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా రఘునందన్‌రావు విజయం సాధించిన సందర్భంగా ఈ సభను నిర్వహించడం జరిగిందని తెలిపారు. సభకు తరలివెళ్ళిన వారిలో తాజా మాజీ సర్పంచ్ స్వరూప మల్లేశం, మాజీ ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, నాయకులు సత్యం, సింగ్, తదితరులు ఉన్నారు.

కృతజ్ఞత సభకు తరలివెళ్తున్న మర్కుక్ బిజెపి నేతలు

నిర్మలాజగ్గారెడ్డిని కలిసిన ఆంజనేయులుగౌడ్ తదితరులు

## నిర్మలా జగ్గారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేత

**నర్సాపూర్ జూలై 9, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర టీజిఐఐసి కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన నిర్మలాజగ్గారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ మర్యాధ పూర్వకంగా కళిశారు.ఈ సందర్మంగా రాష్ట్ర టీజిఐఐసి కార్పొరేషన్ చైర్మన్‌గా నిర్మలాజగ్గారెడ్డి నియమితులైనందున ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## నర్సాపూర్ కోర్టులో ఎజిపిగా సుధాకర్

**నర్సాపూర్ జూలై 9, ప్రభాతవార్త :** నర్సాపూర్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఇంచార్జీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) గా సుధాకర్ నియామకం అయ్యారు. నర్సాపూర్ జూనియర్ సివిల్‌జడ్జికోర్టులో న్యాయవాదిగా కొనసాగుతున్న పి. సుదాకర్ న్యాయవాదికి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇంచార్జీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) గా విధులు నిర్వహించుటకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ మేరకు సోమవారం ఉత్తర్వులను స్వీకరించిన పి.సుధాకర్ న్యాయవాది నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు ఆయన విధులను నిర్వహించడం జరిగింది..తనను ఏజిపి గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఈసందర్భంగా ఏజిపి సుధాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 12న నర్సాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**నర్సాపూర్, జూలై 9, ప్రభాతవార్త :** ఈ నెల 12 న శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిఫల్ కార్యాలయం ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈ వైద్యశిభిరం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుంది. ఈఉచిత మెగా వైద్య శిబిరం మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సహకారంతో బాచుపల్లి మమత హాస్పటల్ ఆధ్వర్యంలో అన్నిరకాల రోగాలకు ఉచిత వైద్యం అందించి ఉచితంగా మందలను అందించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో బిపి ఈసీజి, జిఆర్‌బిఎస్ వంటి పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు.ఈ వైద్యశిభిరం ద్వార డాక్టర్ల సలహా మేరకు ఆపరేషన్‌లు అవసరమున్న వారికి మందులతోపాటు ఉచితంగా ఆపరేషన్‌లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిభిరానికి మంచి అనుభవజ్ఞులైన వైద్య స్పెషాలటీ డాక్టర్ల బృందం వస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ పట్టణంతో పాటు పరిసరా గ్రామాల ప్రజలు ఈ ఉచిత మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకొని ఈ వైద్యశిభిరానికి వచ్చి జయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**గజ్వేల్ టౌన్, జూలై 9 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పన్నెండు సంవత్సరాలుగా విద్యాబోధన చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్వేల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల విద్యాబోధన ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమను గుర్తించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 12 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్యాబోధన చేసి బదిలీపై వెళ్ళడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్, బోయిని రామచంద్రం, గజ్వేల్ నరేందర్‌రెడ్డి, బిక్షపతి, బాలయ్య, రామచంద్రం, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రామకృష్ణ, నరేష్‌కుమార్, పద్మ, విజయలక్ష్మి, జావేదున్నబేగం తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి : వంటేరు

**గజ్వేల్, జూలై 9 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులను ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ పథకాల కింద సుమారు రూ.200 కోట్లను గత కెసిఆర్ ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నియోజకవర్గంకు మంజూరు చేసిన నిధులు వెనక్కి తీసుకోవడం సిగ్గుచేటని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బస్టాండ్‌ల నిర్మాణం కోసం నిధులు విడుదల చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను వెనక్కితీసుకుందన్నారు. బస్టాండ్‌ల అసంపూర్తి నిర్మాణంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గజ్వేల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గాన్ని చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని, పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. కొండపోచమ్మసాగర్, రంగనాయక సాగర్ ఎండిపోతున్నా సాగర్‌ల కింద కాలువల నిర్మాణం జరగాల్సి ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి గజ్వేల్ అభివృద్ధిని తుంగలో తొక్కుతుందన్నారు. తూప్రాన్ రింగ్‌రోడ్డు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు అసంపూర్తిగా ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదికాదా అన్నారు.

నెల రోజుల్లో పెండింగ్ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ పనులు పూర్తి చేయకుంటే రోడ్ల పై కూర్చుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఖాజా విరాసత్‌అలీ, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, రహీం, అత్తెల్లి శ్రీనివాస్, మర్కంటి కనకయ్య, బొగ్గుల చందు, తలకొక్కుల దుర్గాప్రసాద్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, స్వామి, ఎల్లం, బాలకిషన్, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, గొడుగు స్వామి, అహ్మద్, పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, పాల రమేష్‌గౌడ్, కరీం, పట్టణ వార్డు కమిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలి డబ్బులు అందని ఉపాధి కూలీలు

**మద్దూర్, జూలై 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసి మూడు, నాలుగు నెలలు గడుస్తున్నా కూలీలకు డబ్బులు రావడంలేదు. చేసిన కూలీ డబ్బులు రాకపోవడంతో ఉపాధి హామీ కూలీలలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలీ డబ్బులు రావడం లేదని అధికారులను, ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగితే పై నుంచి డబ్బులు రాలేదు తామేమి చేస్తామని దురుసుగా సమాధానం ఇస్తున్నారని కూలీలు వాపోతున్నారు. కూలీలు 90 నుంచి వంద రోజులు పని చేస్తే పని దినాలను మాస్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సరిగా చూడపడం లేదంటున్నారు. ఉపాధి హామీ కూలీలకు వెంటనే కూలీ డబ్బులు విడుదల చేయాలని మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు పాకాల ఇసాక్ డిమాండ్ చేశారు. కూలీలకు డబ్బులు చెల్లించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కూలీలను కలుపుకొని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో కొమ్ము ప్రకాష్, పొట్ట అనందం, మల్లేశం, స్వామి, రాజు, రాములు, మనపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

బెజ్జంకి, జూలై 9,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు బండిపెల్లి సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదలను మోసం చేస్తుందన్నారు. నిరుద్యోలకు అన్యాయం చేస్తూ ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందన్నారు. నిరుపేదలకు, నిరుద్యోగులకు బిఆర్ఎస్ ఎల్లవేళాల అండగా ఉంటుందన్నారు.

## విద్యార్థులకు గొడుగులు పంపిణీ

**గుమ్మడిదల, జూలై 9 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం పంబాపూర్ పాఠశాల ప్రాంగణంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు రవినాయక్ ఆధ్వర్యంలో 58 మంది విద్యార్థిని విద్యార్థులకు గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ట్రస్టు సభ్యులు రవి నాయక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారికి కావాల్సిన అన్ని సదుపాయం సమకూరిస్తే చదువులో రాణిస్తారన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, తాజా మాజీ సర్పంచి కంజర్ల శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఇస్తారి గంగాభాస్కర్, ఉపాధ్యాయులు, సౌమ్యనాయక్, సుజాత పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇవో

**కొల్చారం, జూలై 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సోమవారం మండల విద్యాధికారి నీలకంఠం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిష్టర్‌తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సమయపాల పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి ప్రతిపక్షాలకు లేదు

**ములుగు, జూలై 9 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి ప్రతిపక్షాలకు లేదని గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడపల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ములుగు మండలం వంటిమామిడిలో అన్నసాగర్ మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలు కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి అందరూ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. లేనియెడల ప్రతిపక్షాలను గ్రామాల్లో తిరగకుండా చేస్తామని అన్నారు.

## పారిశుధ్య

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### -డిఎల్‌పిఓ శంకర్ నాయక్

తాగునీటిని పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ

**పెద్దేముల్, జులై 9, ప్రభాతవార్త:** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని డిఎల్‌పిఓ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోని జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసారు. కిచెన్‌షెడ్‌లోని వంటకాలను, తాగు నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు వారానికోసారైన వాటర్ ట్యాంకును శుభ్రము చేయాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచెందుకు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని అన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యాభోధనలు అందించెందుకు కృషిచేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ పియుష్‌పాండేకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యంపిఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధులపై ఆడిట్
### -సీనియర్ ఆడిటర్ అధికారి అనురాధ

**పెద్దేముల్, జులై 9, ప్రభాతవార్త:** మండల పరిషత్ నిధులకు సంబందించి ఆడిట్ చేయడం జరగుతుందని సీనియర్ ఆడిటర్ అధికారి టి.అనురాధతెలిపారు. మంగళవారం పెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆడిట్‌కు సంబందించి పలు రికార్డులను ఆమే పరిశీలించారు. ఈ సందర్భంగాటి,అనురాధ మాట్లాడుతూ 2014-15 నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరాల వరకు ఆడిట్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఆడిట్‌లోబాగంగా అన్ని రికార్డులను పరిశీలించి పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. వారం రోజుల్లో ఆడిట్ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ జర్నప్ప. సీనియర్ అసిస్టెంట్ రఘుశేషు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో పాల్గొన్న నేతలు

సమీక్షలో పాల్గొన్న నేతలు

**కడ్తాల్,జులై 09 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కడ్తాల్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, డిసిసి కార్యదర్శి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి బిక్యనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్యనాయక్, చేకూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఫ్యాషన్ షోలో మెరిసిన గిరిజన ఆణిముత్యం
### -ఐకాన్ ఆఫ్ ఇండియా 2024 విజేతగా జటావత్ వాసు
### -తాటిగడ్డ తండాలో సంబరాలు

నేషనల్ ఫ్యాషన్ ఐకాన్ ఆఫ్ ఇండియా 2024 విజేత అవార్డు అందుకున్న వాసు

**నందిగామ జూలై9,ప్రభాతవార్త :** కృషి,పట్టుదల ,సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించాడు.నందిగామ మండలం తాటిగడ్డ తండాకు చెందిన తాజా మాజీ సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్-లలిత దంపతుల కుమారుడు వాసు నాయక్ బెంగళూరులో మంగళవారం జరిగిన మిస్టర్ నేషనల్ ఫ్యాషన్ ఐకాన్ ఆఫ్ ఇండియా -2024 హైదరాబాద్ విజేతగా నిలవడం గర్వకారణం.తల్లిదండ్రుల ,అన్న వసంత్ సహకారాం తో ఐబిఎస్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న వాసు పువ్వు పుట్ట గానే పరమళించింది అన్న చందంగా నటనపై అభిరుచి కలిగి వెండితెరపై తారల ఆకర్షణతో ప్రేరణ పొంది రాత్రింబవళ్లు శ్రమించి ఈ ఘనత సాధించారు. నందిగామ మారుమూల గ్రామీ ణ ప్రాంతమైన తాటిగడ్డ తండా వాసి డిగ్రీ విద్యార్థి వాసు నాయక్ జాతీయ స్థాయిలో అవార్డు పొందడం పట్ల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి
### -షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి

వాలీబాల్ కిట్లను అందజేస్తున్న సీఐ

**షాబాద్, జులై 9, ప్రభాతవార్త :** యువత క్రీడల్లో రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని జై భీమ్ కాలనీ యువతకు ఆయన వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... యువత క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించి జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలగజేస్తాయని, దైనందిత జీవితంలో తప్పని సరిగా సమయాన్ని కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, యూత్ సభ్యులు ఉన్నారు.

**దళిత ఎస్ఐ ఆత్మహత్య దోషులను కఠినంగా శిక్షించాలి**

**ఘట్‌కేసర్, జూలై 9, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా అశ్వారావుపేట్ ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులపై అరెస్ట్ చేయాలని ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుమ్మడి దుర్గేశ్ డిమాండ్ చేశారు. పోలీస్ వ్యవస్థలో అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన దళిత వర్గానికి చెందిన అశ్వారావుపేట్ ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్‌ను తనకు తానే ఆత్మహత్య చేసుకునేలా మానసికంగా వేధించిన సీఐ, కానిస్టేబులళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నాపరాతి పరిశ్రమకు మంచి రోజులు

## - ఎమ్మెల్యే చొరవతో తీరనున్న రాయల్టీ సమస్య

**తాండూరు, జులై 9, ప్రభాతవార్త :** తాండూరు అంటేనే సుద్ద, నాపరాతి గనులకు పెట్టింది పేరుగా.. ప్రభుత్వంకు ఆదాయం సమకూర్చడంలో వరుసలో ఉంటుందని చెప్పవచ్చు. గత పదేళ్లుగా ఈ పరిశ్రమలలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేయడంతో దీనిపై ఆదారపడి జీవనం సాగిస్తున్న ఎంతో మంది వ్యాపారులు, కార్మికుల కష్టాలు రోజు రోజుకు పెరిగిపోయాయి. గత ఎన్నికల సమయంలో ఈ పరిశ్రమలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వ్యాపారులకు, కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిగత అసెంబ్లీ సమావేశాల్లో కర్ణాటక రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణలో నాపరాతిపై అధిక రాయల్టీ వసూలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ పరిశ్రమకు మంచిరోజులు వచ్చినట్లు భావించారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు గనుల శాఖ సెక్రెటరీ సురేంద్ర మోహన్, డైరెక్టర్ సుశీల్‌కుమార్‌ను క్వారీ, స్టోన్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, నయ్యూం(అప్పు)లు అసోసియేషన్ సభ్యులతో కలిసి బేటీ అయ్యారు. సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. అధిక రాయల్టీ వసూలు చేయడం వల్ల సుద్ద, నాపరాతి పరిశ్రమ మనుగడ కష్టం అవుతుందని, ఇది ఇలాగే కొనసాగుతే భవిష్యత్తులో తాండూరు ప్రాంతంలో ఈ పరిశ్రమలు కనుమరుగయ్యే అవకాశం ఉందని, ఈ పరిశ్రమలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోవడంతో పాటు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా తగ్గుతుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కర్ణాటక రాష్ట్ర తరహాలో రాయల్టీల విదానం అమలు చేయాలంటే ప్రభుత్వం కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ విషయంపై మైన్స్ సెక్రెటరీ మాట్లాడుతూ.. రాయల్టీ విషయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, పూర్తి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతోతో పాటు పరిశ్రమలు ఏ విధంగా అబివృద్ధి చెందుతాయనే విషయంపై అధ్యాయనం చేస్తామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. వారి వెంట అసోసియేషన్ ప్రతినిధులు జెబేర్‌లాల, నర్సింలు, ఫయాజ్, సంజీవ్, అన్వర్, జయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

# దుకాణాలను చిరు వ్యాపారులకు కేటాయించండి

## -మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి

మేనేజర్ రాధికకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి, నాయకులు

**కడ్తాల్,జులై 9 ప్రభాతవార్త :** మండల కేంద్రం విజయ పాలశీతలీకరణ కేంద్రంలో ఎన్నో సంవత్సరా నుండి కలగానే మిగిలిన దుకాణల సముదాయం గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయినప్పటికినీ, ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోక, చిరు వ్యాపారులకు కేటాయించక నిరుపయోగంగా మిగిలిపోయిందని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 46 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకుని సంవత్సరం పైబడినా ఇప్పటికీ వ్యాపారస్తులకు కేటాయించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు. తాజా, మాజీ ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో నిర్మింపబడిన షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే ప్రారంభించాలని విజయ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రాధికను కోరారు. ఈ మేరకు స్థానిక నేతలు చిరు వ్యాపారులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా దుకాణ సముదాయంలో ఒక దుకాణమును కడ్తాల్ మండల మహిళా సమాఖ్యకు కేటాయించి మిగతా వాటిని చిరు వ్యాపారులకు అందజేయాలని గ్రామ పంచాయతీలో గ్రామసభ ద్వారా ఆమోదించబడిన తీర్మాణ ప్రతిని అందజేశారు. షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే చిరు వ్యాపారులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామ కృష్ణ, రైతు డైరెక్టర్ నరసింహ, మార్కెట్ మాజీ డైరెక్టర్ లాయర్ అలీ, గురిగల్ల రామచంద్రయ్య, గడ్డం నరేష్ యాదవ్, కేశని బుచ్చయ్య, సిలువేరు కృష్ణయ్య, కంబాలపల్లి సాయిలు, కొప్పు కృష్ణ, ముస్లి మహేష్, కంబాలపల్లి అంజి, రాయికంటి సురేష్, కానుగుల నర్సింహ,రాములు, పుల్లయ్య పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో ఘనంగా పోచమ్మకు బోనాలు

బోనాలతో ఊరేగింపుగా వెలుతున్న మహిళలు

**దౌల్తాబాద్,జూలై 9,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో మంగళవారంరోజు ఆషాడమాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన వెలసినటువంటి గ్రామదేవత అయిన పోచమ్మకు బోనాలను సమర్పించారు.గ్రామంలోని ఊరిచివర కొలువుదీరిన పోచమ్మ తల్లికి ఉదయం జల్దీ కార్యక్రమం నిర్వహించి,తర్వాత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.అనంతరం మహిళలు బోనాలను పసుపు-కుంకుమ, వేపకొమ్మలతో అలంకరించి ఆటపాటలతో డబ్బుల చప్పుల్లతో,పోతురాజుల విన్యాసాలతో గ్రామ వీదుల గుండా బయలుదేరి ఉరిచివర కొలువుదీరిన అమ్మవారి చెంతకు చేరుకొని తమ మొక్కులను సమర్పించారు.సకాలంలో వర్షాలు కురువాలనీ,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలనీ కోరుతూ అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామస్థులు,మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడమే ధ్యేయం
### -ట్రస్టు ఛైర్మన్ దశరథ్‌నాయక్

**కడ్తాల్, జులై 09 ప్రభాతవార్త :** మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలలో మంగళవారం రాధాకృష్ణమెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ దశరథ నాయక్ పలు అభివృద్ధి పనులను పరిశీలించడానికి సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలో వివిధ గ్రామాల్లో ఇటీవల చనిపోయిన కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబాలను పరామర్శించి, అండగా ఉంటామని హామీ ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించి కష్టాల్లో ఉన్న కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబాలను పరామర్శించి, అండగా ఉంటామని హామీఇచ్చి మనోధైర్యాన్ని కల్పించి కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. అదేవిధంగా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా 6 మంది మృతుల కుటుంబాలకు రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించారు. మండల పరిధిలోని చరికొండ గ్రామ పంచాయతీకి చెందిన కొత్తపల్లి జంగమ్మ, చిందం గుండాలు, కడ్తాల్ గ్రామ పంచాయతీ గుర్లకుంట తండాకు చెందిన వాంకుడావత్ రాజునాయక్, గడ్డమీది తండా గ్రామ పంచాయతీ వెలుగు రాళ్ళ తండాకు చెందిన విస్లావత్ దర్జీ పెద్ద వేములోని భావి తండాకు చెందిన రామావత్ హీంలా నాయక్, పల్లె చెల్కతండాకు చెందిన విస్లావత్ మంగ్య ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల చొప్పున రూ. 30 వేలు ట్రస్ట్ ఛైర్మన్ దశరథ్‌నాయక్ అందజేశారు. మండల పరిధిలోని ఏ కుటుంబానికి ఆపద వచ్చినా మా ట్రస్టు చేదోడుగా ఉంటుందని తెలిపారు. ఇంకా మా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు సేవలు కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో విస్తరించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భారతమ్మ, నరసింహగౌడ్, శ్వేత భూనాథ్, నాయకులు జంగయ్య, రమేష్, దర్గయ్య, కృష్ణయ్య, భూపాల్, చెన్నయ్య, బిచ్చ, మధు, భీమ్లా, రవి, అంజయ్య, ముత్యాలు, శ్రీను, రవి, మోహన్, మునేష్, బాబూలాల్, గోపాల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రిన్సిపాల్ కన్నుమూత

**ఆమనగల్లు, జూలై09, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన అరబిందో హైస్కూల్ ప్రిన్సిపాల్ వర్కాల రమణారెడ్డి(56) గుండెపోటుతో అకాల మరణం చెందారు. రోజూ మాదిరిగానే సోమవారం పాఠశాలకు హాజరై మధ్యాహ్నా భోజనానికి ఇంటికి చేరుకోగా అదే సమయంలో గుండెపోటుకు గురైనారు. ఇంట్లో కుటుంబసభ్యులు ఎవ్వరూ లేకపోయే సరికి రాత్రి వరకు ఆయన మరణవార్త బయటకు పొక్కలేదు. కోర్టు విధులను ముగించుకుని ఇంటికి చేరిన భార్య అచేతనంగా నేలపై పడిపోయిన భర్త చూసి బోరున విలపించింది. అప్పటికే ఆయన కన్నుమూశారు. ప్రిన్సిపాల్ రమణారెడ్డి మరణవార్త తెలుసుకుని పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ నల్లబోలు సుధీర్‌రెడ్డి, ట్రస్మ ఆమనగల్లు డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, తల్లోజు వెంకటయ్య, చుక్కా అల్లాజీగౌడ్, గోలి శ్రీనివాస్, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, సీనియర్ న్యాయవాది అండేకర్ యాదిలాల్, స్థానిక ప్రజాప్రతినిధులు రమణారెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాగా మంగళవారం జరిగిన అంతిమయాత్రలో పెద్దసంఖ్యలో జనం తరలివచ్చి అశ్రునయనాల మధ్య కన్నీటి వీడ్కోలు పలికారు.

## బోడబండతాండలో మరోసారి రెచ్చిపోయిన దొంగలు

**బొంరాస్‌పేట్,జులై9,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం మేడిచెట్టుతాండ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న బోడబండతాండలో సోమవారం అర్ధరాత్రి మరోసారి దొంగతనం జరిగింది.స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం శంకర్‌నాయక్ తండ్రి రతన్‌నాయక్ తాళం వేసి ఉన్న ఇంట్లో రాత్రిసమయంలో ఎవ్వరులేని సమయంలో తాళంపగులగొట్టి ఇంట్లో ఉన్న 25వేల రూపాయాలు,2తులాలబంగారం,45తులాల వెండి దేవుని విగ్రహం,ఇతరవెండి వస్తువులను దొంగించారు.పోలీసులు బాధితుని ఫిర్యాదుతో సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా వరుసగా దొంగతనాలు జరుగుతున్నందున పోలీసులు గ్రామాలలో నిఘాను పెంచడంతోపాటు ప్రజలుకు అవగాహన కల్పించాలని స్థానికులు కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి : జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

ధారూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ధరణీ సమస్యలను పరిష్కరిస్తున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**ధారూర్ ,జూలై 9,ప్రభాతవార్త;** ధరణీలో నమోదైన దరఖాస్తులపై క్షేత్రసాయిలో పరిశీలించి పరిష్కారం కృషి చేస్తామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డీఓ వాసు చంద్ర తహశీల్దార్ సాజిదా బేగంతో కలిసి 2022, సంవత్సరంలో నమోదైన ధరణీ పిర్యాదులను పరిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ధరణీలో నమోదైన భూసమస్యలపై వివిధ దశలలో విచారించి పరిష్కరించెందుకు చర్యలు చేపడుతామన్నారు. తమ పరిధిలో నమోదైన భూ సంబంధిత దరఖాస్తులు పిర్యాదులపై విచారణ జరిపి పరిష్కరించాలని తహశీల్దార్‌ను అదేశించారు. అయనతో పాటు డిప్యూటీ తహశీల్దార్ విజయ్, ఆర్ఐ వీరేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## మేడిపల్లిలో మొక్కలు నాటిన ఎంపి ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి

హరితహారం కార్యక్రమంలో భాగంగా మేడిపల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

**బోడుప్పల్, జులై 9 (ప్రభాతవార్త) :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోరారు. మంగళవారం ఉదయం మేడిపల్లిలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.

**కౌన్సిల్ సమావేశం రసాభాస**

మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన పీర్జాదిగూడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా జరిగింది. ఈ సమావేశానికి ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. సమావేశం ఆరంభమైన వెంటనే మేయర్ వ్యతిరేక వర్గం కార్పోరేటర్లు సమావేశానికి అడ్డుపడి మేయర్ పోడియం వద్ద బైఠాయించారు. సమావేశాన్ని మేయర్ కొద్ది సేపు వాయిదా వేశారు. తిరిగి ఆరంభమైన తర్వాత కార్పోరేటర్లు సమావేశాన్ని జరుగనివ్వలేదు. దీంతో మేయర్ వెంకట్‌రెడ్డి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో డిప్యూటీ మే యర్ కుర్ర శివకుమార్ గౌడ్‌తోపాటు కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఋణమాఫీ చేయాలని బిజెపి వినతి

**ఘటకేసర్, జూలై 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రుపాయల ఋణమాఫీ చేయాలని బిజెపి గిరిజన మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు-తమిళనాడు ఇంచార్జ్ నానవత్ బిక్కునాయక్ అన్నారు. రైతులకు ఋణమాఫీ అమలు చేయాలని ఘట్‌కేసర్ మండల బిజెపి కిసాన్‌మోర్చ అధ్యక్షులు జనగామ విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో తహశీల్దార్ రజనిని కలిసి మంగళవారం బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టోలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని హామీ ఇచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు నెరవేర్చలేదని పేర్కొన్నారు. రెండు లక్షల రుపాయల ఋణమాఫీ వెంటనే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మండల పార్టీ ప్రధానకార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు కొలిచెలిమి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి గాయరు రాజేశ్, ఎదులాబాద్ గ్రామశాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్‌లో ఘనంగా విద్యార్థి దినోత్సవ వేడుకలు

**షాబాద్, జులై 9, ప్రభాతవార్త :** జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలో భాగంగా పీఆర్ఆర్ఎం స్టేడియంలో జెండా ఆవిష్కరణ చేసి అనంతరం విద్యార్థులతో షాబాద్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ....కేవలం 5మందితో మొదలై జాతీయవాధభావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థిసంస్థగా ఆవిర్భవించిందన్నారు. దేశంలో విద్యార్థి సమస్యలే కాకకుండా విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పున:నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు.కార్యక్రమంలో ప్రవీణ్,సంగమేశ్వర్, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**కొడంగల్,జూలై 9ప్రభాతవార్త** కొడంగల్ మండలంలోని హుస్సేన్‌పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాకారం మల్లయ్య,మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్,ఉపాధ్యాయురాలు సంధ్యలు బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. హుస్సేన్‌పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాకారం మల్లయ్య పదోన్నతిపై జడ్పీహెచ్ఎస్ బొంరాస్‌పేట్ పాఠశాలకు బదిలీపై వెళ్ళగా పాతకొడంగల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్,ఉపాధ్యాయురాలు సంధ్య హుస్సేన్‌పూర్ పాఠశాలకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఏఏపీసీచైర్‌పర్సన్ మైముదా,సర్పంచ్ అనంతయ్య,కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ళ అంజిల్‌రెడ్డి,అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఫర్జానాలతో వార్డుచ సభ్యులు ఉపాధ్యాయులను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి
### -మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్

విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**కొడంగల్,జూలై 9ప్రభాతవార్త** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,తహశీల్దార్ విజయ్‌కుమార్‌లు సూచించారు.మంగళవారం కొడంగల్ పురపాక పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో వంటకు వాడే నూనే ఇతర ఆహార వస్తువులను తనిఖీ చేశారు.వంటకు వాడే నూనే ఇతర సామాగ్రిలో నాణ్యత పాటించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల్లో పౌష్టికాహారం లోపం రాకుండా వారానికి మూడు సార్లు కోడిగుడ్లను తప్పనిసరిగా అందించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి తదితరులున్నారు.

## ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
### -బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి

తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు.

**చేవెళ్ల, జులై 9 ప్రభాతవార్త :** ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉమాశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత